కర్నూలు | నంద్యాల
వార్త
23 మార్చి , 2025 ఆదివారం పేజీలు 4

# ఫరూక్‌ను పరామర్శించిన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



నంద్యాల,మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతిచెందడం ఫరూక్‌ను శోకసంద్రంలో ముంచేసింది. జీవిత భాగస్వామిని కోల్పోవడం అంటే గుండె చెరువు అయినంత బాధ. ఫరూక్ కుటుంబ సభ్యుల దుఃఖాన్నివర్ణించేందుకు మాటలు కూడ చాలవు. ఈ విషాదసమయంలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మానవత్వాన్ని చాటుకున్నారు. హైదరాబాద్‌లోని ఫరూక్ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి దుఃఖంలో పాల్గొని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో మీ వెంట మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు టిడిపి ఎంఎల్ఏలు కూడ ఫరూక్ కుటుంబానికి మద్దతుగా నిలబడ్డారు. ఇదిలా ఉండగా నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి హైదరాబాద్‌లోని మంత్రి ఫరూక్ ఇంటికి చేరుకుని పరామర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదరి ్శ, మాజీ ఎంఎల్ఏ కె.రామక్రిష్ణ, మంత్రి గుమ్మడి సంధ్యరాణిలు ఫరూక్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

# కూటమి ప్రభుత్వంతోనే.. రాష్ట్ర అభివృద్ధి

- కర్నూలు జిల్లా లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీతో అన్నదాతల కళ్లలో వెలుగు
- త్వరలో జిల్లాల్లో పర్యటనకు ప్రణాళికలు..
- ఫామ్ పాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్
- రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం



**రాష్ట్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మా ప్రభుత్వంలో వ్యవస్థలను పటిష్ట పరుచుకుంటూ ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా ఉపాధి హామీ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి ఉండబట్టే పల్లె పండుగ విజయవంతం అయ్యిందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం, పుడిచెర్లలో జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.**







**కర్నూలు, మార్చి 22, ప్రభాతవార్త :** అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రాజకీయ ఉపాధి పథకంగా మార్చారు. అలాంటి వాటిని ఎదుర్కోవడానికి బలమైన అధికారులను ఏర్పాటు చేశాం. పల్లె పండుగ పనుల్లో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉంది. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. రైతులు నీరు నిలవ చేసుకోగలిగితే సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పటిష్టపరచిన పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధి హామీ కింద ఇప్పటి వరకు రూ. 9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వంలో లబ్ధిదారులు ఎవరో కూడా తెలియకుండా చేశారన్నారు. ఈ రోజు జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఎకరం 30 సెంట్ల నేలలో 6 సెంట్లలో చెరువు, రెండు సెంట్లలో గట్టు ఉండే విధంగా నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎవరు లబ్ధిదారులో కూడా తెలియనంతగా అవకతవకలకు పాల్పడ్డారు. ఈరోజు పుడిచర్ల గ్రామానికి చెందిన రైతు సూర రాజన్నకు చెందిన భూమిలో ఫామ్ పాండ్ కి భూమి పూజ చేశాం. ఈ పథకం ద్వారా..

• వివరాలు 2లో

## ఉప ముఖ్యమంత్రికి.. ఘన స్వాగతం









కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో ఫాం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు జిల్లాకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, టీటీడీ సభ్యులు మల్లెల రాజశేఖర్, డిఎఫ్ఓ శ్యామల, నందికొట్కూర్ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూడిచెర్ల లో ఫారం పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించి, బహిరంగసభలో పాల్గొన్న అనంతరం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ నుండి మధ్యాహ్నం 12.56 గంటలకు ఉపముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య తదితరులు సాదర వీడ్కోలు పలికారు.



## సీమ కరువు, వలసల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

- జాతీయ ఉపాధిహామీ పథకం రైతులకు అనుసంధానం చేయాలి
- నేను పవన్‌కళ్యాన్ ఫ్యాన్‌నే : ఎంపి డా.బైరెడ్డిశబరి



**సీమ కరువు,వలసల శాశ్వత పరిష్కారానికి నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన(ఐకాన్‌బ్రిడ్జి)బదులు బ్రిడ్జికం బ్యారేజినిర్మాణం చేపట్టడమే పరిష్కారమని నంద్యాల ఎంపి, లోకసభ టిడిపి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డిశబరి అన్నారు. ఒక సెంటు భూమి భూసేకరణ చేయాల్సిన అవసరం లేదని, ఇప్పటికే కేంద్రప్రభుత్వం రెండు తెలుగురాష్ట్రాలను కలుపుతూ సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై 167కె జాతీయరహదారి మంజూరుచేసి ఐకానిక్ బ్రిడ్జి మంజూరు చేసిందన్నారు. ఈ తీగెల వంతెన వల్ల సీమకు ఎలాంటి ఉపయోగం లేదని, తీగెల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజి నిర్మిస్తే బహుళ ప్రయోనం కలుగుతుందన్నారు.**

**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి :**
సుమారు 60టిఎంసిల నీరు నిలిచి రాయలసీమ ప్రాజక్టులకు నీరు అందుతుందన్నారు. వాటినిర్మాణం కోసం ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కేంద్రంపై ఒత్తిడి పెట్టి కృషి చేయాలని శబరి కోరారు. శనివారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లుమండలం పూడిచర్ల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీపథకం ద్వారా రైతులకు పంటనీటి కుంటల కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎంపి బైరెడ్డిశబరి మాట్లాడుతూ రైతులు నిరంతరం కష్టపడుతూ ముందుకు సాగుతున్నారన్నారు. వ్యవసాయంలో లాభం రాలేదని వాటిని వదిలిపోయే మనస్తత్వం రైతులది కాదన్నారు. వ్యాపారులు ఇక్కడ లాభం రాలేదని ఇతర వ్యాపారాల వైపు వెళతారన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదేల వపన్‌కళ్యాణ్‌లు రైతుల పక్షపాతిగా పాలన చేస్తున్నారని ఎంపి అన్నారు. కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి మీ దృష్టికి తెస్తున్నానని, గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ పనుల్లో కూలీల సమస్య అధికంగా ఉందన్నారు. ఉపాధిహామీ పథకం వల్లే ఈ సమస్య ఏర్పడిందన్నారు. ఉపాధిహామీపథకం రైతులకు అనుసంధానం చేసి 50శాతం నిధులు రైతుభరించేలా, 50శాతం ఉపాధినిధుల భరోసా కల్పిస్తే వ్యవసాయకూలీల సమస్య రైతులకు తగ్గుతుందన్నారు. గత వైకాపా హయాంలో వేధింపులు, దాడులు అక్రమ కేసులతో అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చిందని, గత వైకాపా తరహాలో కక్ష సాధింపులకు కాకుండ గ్రామాల సమగ్రాభివృద్ధికి ఉమ్మడి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపి శబరి అన్నారు.

**సార్ నేను మీఫ్యాన్స్‌నే:** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పాల్గొన్న బహిరంగసభలో నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి మాట్లాడుతూ సార్ మిమ్ములను చూసిన ఆనందంలో మీ అభిమానులు మా ఉపన్యాసం వినరని బైరెడ్డి శబరి అనగానే ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెంటనే స్పందించి మేడం వాళ్లు అభిమానులు కాదు దేశభక్తులు మీరు మాట్లాడండి, వారు వింటారు అనగానే సార్ నేను మీఫ్యాన్స్‌నే నేను ఎంబిబిఎస్ మొదటి ఏడాది చదువుతున్న కాలేజిలో కొందరు వచ్చి మీ అభిమాన హీరో ఎవరు అని అడుగగా నా అభిమాన హీరో పవన్‌కళ్యాణ్ అనగానే వందమందికి పైగా విద్యార్థులు చుట్టుముట్టి ఆనందం వ్యక్తం చేశారని ఎంపి బైరెడ్డిశబరి గత జ్ఞాపకం గుర్తు చేసుకున్నారు.

## స్థల వివాదంలో.. వ్యక్తి దారుణ హత్య..!

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ మందాజావలి**



**బండిఆత్మకూరు, మార్చి 22, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని లింగాపురం లో స్థల వివాదం కారణంగా హత్యచేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈఘటన స్థలాన్ని నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ మందజావలి, తాలూక ఎస్ఐ శ్రీనివాస రెడ్డి, ఎస్ఐ జగన్‌మోహన్ పరిశీలించారు. వివరాల్లోకి వెళ్లితే గుర్రాల రామస్వామికి నంద్యాల సుధాకర్‌రెడ్డికి చెందిన 6 సెంట్ల స్థలంలో గుర్రాల రామస్వామికి నీ స్థలంలో నాకు కూడ స్థలం ఉందని తరుచుగా గొడవపడేవారు. ఈవిషయానికి నంద్యాల సుధాకర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు అయ్యాయి. నంద్యాల కోర్టు సుధాకర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేసి 6 సెంట్ల స్థలం సుధాకర్‌రెడ్డికి చెందుతుందని అనుకూలంగా తీర్పు ఇచ్చి రెవిన్యూ అధికారులచే హద్దులు ఏర్పాటుచేసి స్థలాన్ని స్వాధీనపరిచారు. అనంతరం 2024లో గుర్రాల రామస్వామి నంద్యాల సుధాకర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. అధికారులు ఈ కేసు తప్పుడు కేసు అని కొట్టివేయడం జరిగింది. ఈస్థలం విషయంపై గుర్రాల రామస్వామి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించి పిజిఆర్ఎస్‌లో పిటిషన్ పెట్టగా రెవిన్యూ అధికారులు వచ్చి స్థలం కొలతలు వేసి స్థలం గుర్రాల రామస్వామికి లేదని తేల్చారు. ఈవిషయంపై నంద్యాల సుధాకర్‌రెడ్డిపై గుర్రాల రామస్వామి, గుర్రాల శివ, తిరుపాలు పగ పెంచుకొని శనివారం ఉదయం మాటుకాసి సుధాకర్‌రెడ్డి, భార్య విమలమ్మ పొలం పనులకు బైక్‌పై వెళ్తుంటే వారిని అడ్డగించి అతికిరాతకంగా నరికి చంపారు. బండిఆతమకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపిన వివరాల మేరకు మృతుని భార్య విమలమ్మ ఫిర్యాదు మేరకు గుర్రాల రామస్వామి, గుర్రాల శివ, గుర్రాల తిరుపాలుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక చర్యలు

**: సాసర్‌ఫిట్‌లలో నీరు**




**రుద్రవరం, మార్చి 22, ప్రభాతవార్త**
రుద్రవరం అటవీరేంజ్ పరిధిలోని నల్లమల అటవీప్రాంతంలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టినట్లు ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉదయ్‌దీప్ ఆదేశాల మేరకు పెద్దకంబలూరు అటవీసెక్షన్ పరిధిలో ఉన్న నల్లమల అటవీప్రాంతంలో సాసర్‌ఫిట్‌లను నీటితో నింపుతున్నామన్నారు. ఇందులో నీరు పదిరోజులకు పైగా నిల్వ ఉంటుందన్నారు. ఈనీటిని అడవుల్లో సంచరించే వన్యప్రాణులు తాగి దాహార్తిని తీర్చుకుంటాయన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వారానికి ఒక రోజు సాసర్‌ఫిట్‌లో నీరు నింపుతామనా న్నరు. అడవుల్లో సంచరించే జంతువులు నీటికోసం ఇతరప్రాంతాలకు వెళ్లకుండ ఉండేందుకు సాసర్‌ఫిట్‌లలో ఉండే నీరు ఉపయోగపడుతుందన్నారు. సాసర్‌ఫిట్‌ల దగ్గరకు నీరు తాగేందుకు వచ్చే జంతువులను ఎవరైనా వేటాడినా హాని తలపెట్టినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అటవీతీర ప్రాంతంలో ఉండే రైతులు పంటపొలాల దగ్గరకు వచ్చే జంతువులకు ఎటువంటి హానీ తలపెట్టవద్దన్నారు. సాసర్‌ఫిట్‌లలోని నీటిని బీట్ ఆఫీసర్ రామారావు, సిబ్బంది నింపినట్లు ఆయన తెలియజేశారు.

## వెలుర్తిలో వడగండ్ల వాన..

- కర్నూలులో గంటపాటు కురిసిన వాన
- కర్నూలు జిల్లాలో దాదాపు 40కి పైగా చేరుకున్న ఉష్ణోగ్రత.. ఈ వానతో కాస్త చల్లబడింది..



**వెల్దుర్తి, మార్చి22, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన వెలుర్తి, రత్నాపల్లి, మదార్‌పురం గ్రామాల్లో శనివారం వడగండ్ల వాన కురవగా, పలుగ్రామాల్లో సైతం వర్షం కురిసింది. ఇక జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో గంటపాటు కురిసిన వానతో రహదారులన్నీ జలమయమయ్యాయి. కర్నూలు జిల్లాలో మార్చి మాసం నందు దాదాపు 40డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత చేరుకుంది. ఈ వానతో వాతావరణం కాస్త చల్లబడింది. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఊరట దక్కినట్లయ్యింది. అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని ఏపి విపత్తుల సంస్థ ప్రకటనలు చేస్తుంది.

**-వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో కురిసన వానలు..**
వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, రత్నాపల్లి, మదార్‌పురంలో వడగండ్ల వాన కురవగా రామళ్లకోట, ఎస్.బోయినపల్లి, బింగిదొడ్డి, కాశాపురం, యాదరాళ్ల తదితర గ్రామాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం పడినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనానికి కాస్త చల్లబరచినట్లు అయ్యింది. చిన్నారులు వడగండ్లు పడుతుంటే రోడ్లపైకి వచ్చి వానకు తడిసి చిందులు వేశారు.



## అన్నదానం మహాదానం : సీఐ సుబ్రహ్మణ్యం



**నందికొట్కూరుటౌన్, మార్చి 22, ప్రభాతవార్త :**
అన్నదానం మహాదానమని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం పట్టణంలోని పోలీసుస్టేషన్ ఎదురుగా జువ్వాజి అంజనేయ గౌడ్ స్మారక ధర్మ సంస్థ ధర్మకర్త వీర కుమార్‌గౌడ్ అధ్వర్యంలో శ్రీశైలానికి నడక దారిన వెళ్తున్న కర్నాటక, మహారాష్ట్ర భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు వందల కిలోమీటర్లు పాదయాత్రగా వచ్చే భక్తుల కోసం ప్రతియేట వీర కుమార్‌గౌడ్ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. వీర కుమార్‌గౌడ్ మాట్లాడుతూ జువ్వాజీ అంజనేయ గౌడ్ స్మారక ధర్మసంస్థ అధ్వర్యంలో కన్నడ, మహారాష్ట్ర భక్తులకు ప్రతియేట ఇక్కడ అన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంతో భక్తిభావంతో సుదూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు తాము ఉడతాభక్తిగా ఏర్పాటు చేసే ఈ అన్నదాన కార్యక్రమంలో భోజనాలు చేసే భక్తులు చాలా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కరుణాకర్‌గౌడ్, కిషోర్ గౌడ్, విజయ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సురేష్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్నా.. మారని రజకుల జీవన ప్రమాణాలు

**– రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య**

**కోడుమూరు,మార్చి 22, ప్రభాతవార్త :** ప్రతి ఐదేళ్ల కోసారి ప్రభుత్వాలు మారినా పాలకులు మారుతున్న రజకుల జీవన ప్రమాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోతున్నాయని రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తుల్జాభవాని దేవాలయంలో శనివారం 6వ జిల్లా రజక సంఘాల మహాసభలను నిర్వహించారు. ఈ మహాసభలకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి భారీ ఎత్తున రజక సంఘాల ప్రతినిధులు,రజకులు తరలొచ్చారు. ముందుగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పదినెలల కాలం కావస్తున్నా ఇంత వరకు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు పర్చడం లేదన్నారు. గత ప్రభుత్వ వైఖరిపై ప్రతి రోజు ఎండగట్టడం తప్ప ఇచ్చిన వాగ్దానాలపై కూటమి ప్రభుత్వం నోరువిప్పడం లేదన్నారు. ఏళ్ల కాలం నాటి నుంచి రజక వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే



తమకు పాలక ప్రభుత్వాలు సంక్షేమాన్ని విస్మరించారని ధ్వజమెత్తారు. దీంతో తమ వారంతా ప్రతి రోజూ ప్రజల మురికి వస్త్రాలను ఉతికి వాటిని తెల్లగా చేసున్నా రజకుల బతుకుల్లో మాత్రం నేటికి తెల్లారడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో అన్ని వర్గాల వారితో సమానంగా చూడాలని అనేక సార్లు పాలించే ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయినా తమ వృత్తిపై ఎలాంటి సంక్షేమ పథకాలను అందించడం లేదన్నారు. ఒక వైపు పాలక వర్గాలు రజక వృత్తులపై చిన్న చూపుచూస్తోందని, మరో వైపు పెత్తందార్ల రజక మహిళలపై అత్యాచారాలు,దాడులు పెరిగిపోతున్నాయనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో కాలం నుంచి వివక్షత గురై జీవనం సాగించే రజకుల సంక్షేమానికి పెద్ద పీఠవేయాలన్నారు. విశ్వకర్మ కౌశల్య యోజన పథకం కింద శిక్షణ పొందిన లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. వృత్తి సంఘాల సినియర్ నాయకులు జి.రామక్రిష్ణ,రజక వృత్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుశేఖర్,చేనేత కార్మిక సంఘం నాయకులు కె.రాజు,జిల్లా రజక సంఘం అధ్యక్షులు సి.సిద్దప్పలు కూడా రజకుల ఎదుర్కొంటున్న సమస్యలపై సభల్లో ప్రసంగించారు. రజక సంక్షేమాని ్న సాధించుకోవాలంటే రజకులంతా ఏకమై సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాల బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఆయా మండలాల రజక సంఘాల నాయకులు రామన్న ,ఎల్లయ్య ,వెంకటే శ్వర్లు, రమణ, కబీర్, నాగరాజు, అంజి,హంపయ్య, బడిసా, రామలింగప ్ప, స్థానిక సిపిఎం నాయకులు గఫూర్‌మియ్య,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో మానసిక బాషాభివృద్ధి నైపుణ్యం పెంపొందించాలి

**వెల్దుర్తి,మార్చి22,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల ్లల్లో మానసిక,శారీర క అభివృద్ధితో పాటు బాషాభివృద్ధి నైపుణ్యం పెంపొందించాలని ఐసిడిఎస్ పిడి నిర్మల అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని రైతుభరోసా కేంద్రం,విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లో వెల్దుర్తి,రామళ్లకోట సెక్టార్‌కు సంబంధించిన అంగన్‌వాడీటీచర్లకు పోషణ్ భీ, పథాయి భీ శిక్షణ కార్య క్రమం ఆకస్మిక తనిఖీకై శనివారం పిడి నిర్మల వెల్దుర్తికి చేరుకున్నారు.ఆమెకు సిడిపిఓ



లూక్,సూపర్‌వైజర్లు బి.సరస్వతమ్మ,ఏ.శ్రీదేవి,ఏపి అంగన్‌వాడీ వర్కర్ల సంఘం రాష్ట్ర నాయకురాలు లలితమ్మ ఆమెకు పూలబొకె అందించి సాదరంగా ఆహ్వానించారు.వీడియోల ద్వార అవగాహన కల్పించారు.బరువులు,ఎత్తులపైన,బాల్య అభివృద్ధి సంరక్షణ,నాణ్యమైన విద్యను అందించాలని,5 అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ తరగతుల్ ్లో ప్రీస్కూల్‌కి సంబంధించిన బొమ్మలు తయారీలో లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్‌తో ప్రీస్కూల్ కిట్లు తయారు చేయించారు.గ్రోత్ గురించి బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ఇవ్వవలసినటువంటి మెనూను ఏ విధంగా ఇవ్వాలనేది తదితర అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్బంగా పిడి నిర్మల మాట్లాడుతూ వెల్దుర్తి,క్రిష ్ణగిరి మండలాల్ ్లో ఈనెల 20 నుంచి 22 వరకు 3 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గర్భవతి వేడుక,అన్నరపాసన వేడుక,సుపోసన దినం,ప్రీస్కూల్ సంసిద్దత ప్రజారోగ్యం కార్యక్రమాలతో పాటు మొదటి బుధవారం,మూడో బుధవారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.శిక్షణ ముగింపు రోజు కావడంతో అంగన్‌వాడీ టీచర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లూక్,సూపర్‌వైజర్లు బి.సరస్వతమ్మ, ఏ.శ్రీదేవి,మండలంలోని అన్ని కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురైై రైతుకు అస్వస్థత

**గోనెగండ్ల, మార్చి, 22,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలో శనివారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన అకాలవర్షం కురిసింది. గోనెగండ్లకు చెందిన అంగడి మాబువలి అనే రైతు తనకు ఉన్న మూడు ఎకరాల పొలంలో సజ్జ పంటను సాగు చేశాడు.సాయంత్రం పూట పంటకు కాపాల కాస్తుండగా అనుకోకుండా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కొద్దిసేపు కురిసింది.రైతు మాబుసాహెబ్ ఇంటికి వెళ్లేందుకు సిద్దమయ్యాడు.అయితే అదే సమయంలో ప్రమాదవశాత్తు పిడుగు పాటుకు గురయ్యారు.దీంతో స్పృహ కోల్పోయి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు గాయాల పాలైన మాబుసాహెబ్ పొలంలో స్పృహ లేక పడిపోయాడు.అటుగా దారిలో వెలుతున్న కొంతమంది రైతులు పొలంలో స్పృహ లేక పడిఉన్న రైతును చూసిదగ్గరకు వెళ్లి గమనించారు.పీడుగు పాటు కారణంగా కుడిచేతి వైపు తీవ్రగాయాలయ్యాయి.దీంతో మబుసాహెబ్‌ను ఆటో వేసుకొని చికిత్స నిమిత్తం గోనెగండ్ల ఆసుపత్రికి తీసుకువచ్చారు.అయితే మెరుగైన వైద్యసేవల కోసం ఆటోలో ఎమ్మిగనూరు ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

## నాబార్డు నిధులు దుర్వినియోగం..

**-. షెడ్లు ఉన్నా ఉపయోగించుకోని వ్యాపారులు**

**– నాబార్డు నిధుల ఖర్చుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు**

**మద్దికెర, మార్చి22, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు కోసం నాబార్డు కింద దాదాపు రూ.18 లక్షలు నిధులు మంజూరు చేసి షెడ్లను ఏర్పాటు చేసింది. ఆ షెడ్లను ప్రారంభించిన కొన్ని నెలలు కూడా కాకముందే వ్యాపారులు వాటిని వినియోగించకుండా ఆరుబయట వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తింది.



వీటి నిర్మాణంపై కూడా అధికారులు లెక్కలేనంత నిధులు కాజేశారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు షెడ్లను ఎందుకు ఏర్పాటు చేశారు, వాటిని ఎందుకు వ్యాపారస్థులు వినియోగించడం లేదనే విషయం ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాబార్డు నిధులు ఎంత మేర మంజూరయ్యాయి, ఎంతమేర ఖర్చు పెట్టారన్న దానిపై విచారణ జరిపి, షెడ్లను వ్యాపారస్థులు వినియోగించుకునేలా చూడాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## తెలుగు తేజానికి నిండు రూపము ఇచ్చే క్యాలెండరు

**కోవెలకుంట్ల, మార్చి 22,ప్రభాతవార్త**

కె తెలుగు రాష్ట్రంలో ఉన్న మనకు నిండు తెలుగు త్యేజాని ఇచ్చేది అచార్యప్రబోదాయోగీశ్వరుల దివ్య అశీస్సు లతో ప్రచురించిన 47త్రైత సిద్ధాంత తెలుగు క్యాండరని మేజరు గ్రామ సర్పంచు మెట్ల సరళ ,ఉపసర్పంచు, జి.సూర్య నారాయణరెడ్డిలు అన్నారు.శనివారము మద్యహ్నాము అచార్య ప్రబోదానందయోగీశ్వరుల స్వామి సేవాసమితి అద్యక్షులు యు.జనార్దన్,(అర్‌యంపిడాక్టరు) ఉపాద్యాక్షులు ఎ.రామసుబ్బా



రెడ్డి యన్.సుబ్బరాయుడు కమిటి సభ్యులుమదుసూదన్ అర్‌యంపి డాక్టరు సుదాకర్ వెంకటరమణ,చౌడయ్య,చౌడయ్యసారులు కలిసి సర్పంచుకుని కలిసి క్యాలెండరు అందించగా అమె దానిని అవిస్కరించారు అనంతరము పట్టణంలో డాక్టరు రామిరెడ్డి యంపిడిఓ వరాప్రసాదు, యస్ఐ మల్లికార్జునరెడ్డి డిప్యుటి డిఈఓ వెంకటరామిరెడ్డి,లచేతుల మీదుగా కూడా క్యాలెండర్లను అవిస్కరించారు. ఈకార్యక్రమంలెఓసుబా ్బరావు, యంసి సుబ్బారాయుడు, పి.రాముడు,మౌళాలి, నాగరాజు, ఎ.సుశీల, యన్.సుగుణ, సుబ్బమ్మ, నగామ్మ తదితర సభ్యులు సలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం దగ్గర చలివేంద్రం ఏర్పాటు

**గోనెగండ్ల,మార్చి, 22,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని తహశీల్ధార్ కార్యాలయం దగ్గర శనివారం తహశీల్ధార్ కుమారస్వామి చలివేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయని తెలిపారు. కార్యాలయంకు పనులపై మండలంలోని ప్రతి గ్రామం నుంచి వస్తుంటారు.వారి దహర్తినీ



తీర్చేందుకు గాను తహశీల్ధార్ కార్యాలయం దగ్గర చలివేంద్రను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా పంచాయితీ వేలాలు

**-పంచాయితీకి పెరిగిన అదాయం**

**కోవెలకుంట్ల, మార్చి 22,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మేజరు పంచాయితీ పరిదిలోని సంత మార్కెట్, దిన మార్కెట్, బస్టాండుకు వేలాలు నిర్వహించగా గతం కంటే బారీగా అదాయం పెరిగిందని ఈఓ యం.ప్రకాశ్ నాయుడు చెప్పారు. శనివారము కోవెలకుంట్ల మేజరు పంచాయితీ వేలం పాటు సర్పంచు మెట్ల సరళ అద్యక్షతన నిర్వహించారు.ఈ వేలాలకుచాలా మంది హజరు కావడము జరిగింది. అయితే వేలాలు రాజీమార్గంలో



కాకుండా పోటా పోటీగా జరిగాయి. ఇందులో సంత మార్కెట్ పెనుగొండ రాజశేఖరు 2296000 లక్షలకుదక్కించుకున్నారు. గతంలోఇదే సంతమార్కెట్ 1921000 వేలపలికింది అయితే ఈఏడాది అదనముగా రూ 375000 అదినముగా వచ్చిందన్నారు. అలాగే దిన మార్కెట్‌కె.వేంకటేశ్వర్లు దిక్కించుకోగా దీని దర 1210000 అయితే గతంలో ఇదే దినమారె ్కట్ 846000 మాత్రమే పలికింది. అదనముగా 364000 పలికింది అలాగే బస్టాండు మార్కెట్‌ను పెనుగొండ రాజశేఖరు రూ 1010000లకు దక్కించుకున్నారు గతంలో ఇదే గతంలో 155000 మాత్రయే పలికింది. ఇక ముల్లా ఫ్జఉల్, రహామాన్‌ఖాన్ కబేలాను 8000కు దక్కించున్నారని చెప్పారు. మొత్తం మీద సంతమార్కెట్ దిన ,బస్ా్టండు కలిపితే ఈ ఏడాది రూ 4524000 గత ఏడాది రూ 3629500 ఈఏడాది అదనముగా రూ 894500 వచ్చిందని ఈఓ చెప్పారు.

## సిఐ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

**పాములపాడు (రూరల్) మార్చి 22, ప్రభాతవార్త:** రంజాన్ సందర ్భంగా ఒక్కపొద్దు ఉన్న ముస్లీం సోదరులకు పాములపాడు మండల కేంద్రంలోని పాత మసీదులో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యం లో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. శనివారం ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి పాత మసీదులో ఒక్కపొద్దు విడిచాక ముస్లీం సోదరులతో పాటు



సిఐ ప్రార్థనల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులకు సిఐ స్వయాన ఇఫ్తా ్తర్ విందులో భోజనాలు వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా భావించి రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్దలతో ఉపవాసాలు ఉంటూ దైవానికి దగ్గరగా ప్రార్థనలు చేస్తు ఉపవాసాలు ఉంటారన్నారు. ఈ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం మాకేంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కాని స్టేబుల్ అల్లా బకాష్, షేక్షావలి, కానిస్టేబుల్స్ ఖాజా, శివకుమార్, యాగంటి, రసూల్‌లు పాల్గొన్నారు.

## నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్‌కి సహకరించండి

**– బెల్లం వ్యాపారస్థులను హెచ్చరించిన ఎక్సైజ్ సిఐ ఎస్.కె.జె. సైదుల్**



**ఆదోనిలీగల్, మార్చి22, ప్రభాతవార్త;** నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్‌కి సహకరించాలని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ అన్నారు. సారా వ్యాపారస్థులకు బెల్లం సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పట్టణంలోని 200 మంది వ్యాపారస్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బెల్లం వ్యాపారం చేసేటప్పుడు అవసరమైన వారికి ఐదు కేజీలు తప్పా అధికంగా విక్రయించకూడదన్నారు. ఐదు కేజీలకు మించి బెల్లం కొనుగోలు చేసే వారి ఆధార్ కార్డు వివరాలను సేకరించాలన్నారు. అత్యధిక మొత్తంలో బెల్లం నాటుసారా తయారు చేసే వారికి విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధిక మొత్తంలో బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. నాటుసారా వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయన్నారు. నాటుసారా తయారు చేయడం తప్పు, అమ్మడం, సరఫరా చేయడం కూడా తప్పు అని, ప్రజలకు తమశాఖ తరపున అవగాహన కల్పిస్తున్నామన్నారు. నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని, ఇందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. బెల్లం వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**– పోషణాభి పడాయిబీపై అవగాహన కల్పించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు**

**ఆదోనిటౌన్, మార్చి22, ప్రభాతవార్త;** ఆదోని మండలంలోని మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం ఆదోని మండలం లోని అంగన్‌డీ కార్యకర్తలకు, పోషణాభి



పడాయిబి అనే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఉమామహేశ్వరి పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టినప్పుడు నుంచి ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు ఆరోగ్యం, విద్య అనేది చాలా అవసరమన్నారు. పుట్టిన బిడ్డ నుంచి మూడు సంవత్సరాల్లోపు బిడ్డలకు, నవచేతన మరియు మూడు నెలల నుంచి ఆరు సంవత్సరాల్లోపు పిల్లకు ఆదార్శిల అనే కార్యక్రమం ద్వారా ఐదు రకాల అభివృద్ధుల గురించి ప్రొజెక్టర్‌ల ద్వారా మూడు రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు లీలావతి, సావిత్రి,రాగిణి, వసంత, భార్గవి, మహాదేవి, పుష్పావతి, సీనియర్ అసిస్టెంట్ శంకర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

– ఆదోని ఏరియా ఆసుపత్రిలో....: ఆదోని ఏరియా ఆసుపత్రిలో శనివారం జిల్లా ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్‌నుంచి డా.మీరా, డా.రాజు, డా.పరమేష్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఎలా కనిపెట్టాలి, వారికి ఏవిధమైన చికిత్సలు ఇప్పించాలన్న దానిపై సిబ్బందికి వివరించారు.

## ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగబద్ధంగా చేయాలి

**ఆదోనిటౌన్, మార్చి22, ప్రభాతవార్త;** ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగబద్ధంగా చేయాలని మాలమహానాడు జేఏసీ కన్వీనర్ రంగన్న తెలిపారు. శనివారం అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం రాకముందు నుంచి బహుజనులు అంటరానితనానికి గురికావడం జరిగిందన్నారు. అయితే మహనీయుడు డా.బి.ఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో బహుజనులకు రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవడం జరిగిందన్నారు. మాలలు విద్యతోనే ఉద్యోగాలు పొందడం జరిగిందన్నారు. అయితే విద్య, ఉద్యోగ అవకాశాలు మాలలు ఎక్కువగా పొందుతున్నారని, గత 30 యేళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగబద్ధంగా చేయాలన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు అలాగే విబేధాలు సృష్టించేందుకు ఎస్సీ వర్గీకరణ చేయడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. మాల మహానాడు జేఏసీ నాయకుఉలు సి.ఆర్.స్వామి, కుంకనూరు వీరేష్, ఆంజనేయులు, నరసప్ప, వై.పి.గంగాధర్, బాలాజీ కోదండ, ఎమ్మిగనూరు హుసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

## సెక్షన్ 30 పోలీస్ చట్టం అమలు

**కొలిమిగుండ్ల, మార్చి22, ప్రభాతవార్త:** పోలీస్‌శాఖ అనుసరిస్తున్న విధి ప్రకారం సెక్షన్ 30 పోలీస్ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టం కింద జన సమూహాలు, ర్యాలీలు, నిరసనలు మరియు ఇతర సామూహిక కార్యక్రమాలకు సంబంధించిన కీలక మార్గదర్శకాలు మరియు నియమాలు ఉండగలవు. ఈ చట్టం అమలులో ఉండగా ప్రజల చట్టపరమైన హక్కులు మరియు శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడతారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఈ చట్టం ప్రకారం ఆంక్షలు మరియు నియమాలు విధించబడును. ప్రజలు ఏమైనా తిరుగుబాటులు లేదా ప్రజల జీవన విధి పై ప్రభావాలు చూపే కార్యక్రమాలను నిర్వహించాలనుకుంటే వారు ఈ చట్టం కింద పోలీసులతో అనుమతి తీసుకోవాలి. ఈ చట్టం అమలులో ఉన్న సమయంలో ప్రజలు ఎటువంటి అసౌకర్యాలను ఎదుర్కొనకుండా శాంతియుతంగా తమ హక్కులను వినియోగించుకోవడానికి పోలీసులతో సహకరించాలి. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్లు ఆళ్లగడ్డ టౌన్, ఆళ్లగడ్డ గ్రామీణ, చాగలమర్రి, శిరువెళ్ల, రుద్రవరం, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, రేవనూరు, సంజామల మరియు కొలిమిగుండ్ల ఈ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరైనాగాని ఏమైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఉత్సవాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. సభలు, ఊరేగింపులు మరియు బహిరంగ సభలను నియంత్రించకపోతే శాంతిభద్రతలకు భంగం వాటిల్లడంతోపాటు ప్రజా జీవనానికి ప్రమాదం, ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నదని పైన పేర్కొన్న షరతులకు సంబంధించిన ఏదైనా ఉల్లంఘన చట్ట విరుద్ధంగా పరిగణించబడుతుందని మరియు ప్రాసిక్యూషన్‌కు బాధ్యత వహించాల్సి ఉంటుందని మరియ పోలీస్‌చట్టంలోని 30సెక్షన్ ప్రకారం తీసుకోవడం జరుగుతుందని ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

**ఆత్మకూరు,మార్చి22,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామ సమీపంలోని నాటుసారా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ నాటుసారా తయారికి సిద్దంగా ఉంచిన 1300లీటర్ల బెల్లం ఊట ద్వంశం చేసి, 10 లీటర్లనాటుసారాను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా నాటుసారా తయారి కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రాంత ప్రజలు వెంటనే ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారం



ఇవ్వాలని సూచించారు. నిబందనలకు విరుద్దంగా బెల్టుషాఫ్‌లు నాటుసారా విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకోని రిమాండ్‌కు తరలించక తప్పదని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిర్మూలన రహితంగా తీర్చిదిద్దాలని ఆశయంతో ఎక్సైజ్‌శాఖ ఆద్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో నవోదయ అవగాహన కార్యక్రమాలు ప్రజలకు కల్పిస్తున్నామని వివరించారు. 9440902585, 9177299067, 8323016754లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ముగిసిన పోషణ్ బీ-పడాయి బీ శిక్షణా కార్యక్రమం

**నందికొట్కూరు,మార్చి 22,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ బీ-పడాయి బీ మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలు శనివారం ముగిసాయి. ఈ సంధర్భంగా ఐసిడిఎస్ సి.డి.పి.ఓ. కోటేశ్వరి మాట్లాడుతు శిక్షణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రలలో పోషకాహారం, నాణ్యమైన విద్య అంధించాలని,



నవచేతన,ఆదార్సీ ల జాతీయ విద్యా విధానం ద్వారా (డొమౌసి) అభివృద్ధి, సూక్ష్మ పోషకాల గురించి, రక్తహీనత, విటమిన్ లోపాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని, దివ్యాంగుల పిల్లలను గుర్తించి వారిపట్ల తీసుకోవాలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, అనురాధ, వెంకటేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80-బన్నూరు భూముల రీ సర్వేను తనిఖీ చేసిన ఏడి

**జూపాడుబంగ్లా,మార్చి 22,ప్రభాతవార్త:** మండలంలోని 80-బన్నూరు గ్రామంలో సర్వే నెం.15 భూమి దగ్గరకి వచ్చి నంద్యాల జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజు మరియు ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే కృష్ణకుమార్, తహాసిల్దార్ వి.చంద్రశేఖర్‌నాయక్ రీసర్వే గ్రౌండ్



ట్రూథింగ్ పనులను తనిఖీ చేశారు. గ్రామ సర్వే టీం కచ్చితంగా ఎఫ్ఎంబి గ్రామ అడంగల్ 22ఏ1 రిజిష్టర్ మరియు ఐజీఆర్ఎస్ నిషేధిత భూముల జాబితా తీసుకొని ప్రతి రోజు సర్వే జరిగిన పిదప రైతుల భూమి యొక్క అనుభవ విస్తీర్ణములు రైతులకు అక్కడే తెలియజేయాలని, ఎక్కువ తక్కువ విస్తీర్ణములు వచ్చినప్పుడు వారి హక్కు పత్రాలను పరిశీలించాలని విస్తీర్ణంలో తేడాలు వచ్చినప్పుడు రైతులు సంతృప్తి చెందక పోతే మొబైల్ మేజిస్ట్రేట్ కు అప్పీలు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు, ప్రతి రోజు 25 ఎకరాలు ఖచ్చితంగా సర్వే జరపాలని,భూమి మీద వుండే రాస్తా కాలువలు,చెరువులు వంటి టోపో డిటైల్స్‌ను గుర్తించాలని రికార్డులలో నమోదు చేయాలని సర్వే బృందాలను ఆదేశించారు. మండలంలో మొత్తం అయిదు టీంల ద్వారా భూములు రీ సర్వే జరుగుతున్నందున ప్రతి టీం 25ఎకరాల గ్రౌండ్ ట్రూథింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వేడి.టి.మండల సర్వేయర్,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేపై రైతులు సహాకరించాలి

**ఆస్పరి,మార్చి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో అధికారులు చేపట్టే భూముల రీ సర్వేపై రైతులు సహాకరించాలని తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, రీ సర్వే డిప్యూటి తహాసిల్దార్ భీమేష్ కోరారు.శనివారం సాయంత్రం భూముల రీ సర్వేపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి సచివాలయంలో వీఆర్వోలు రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ సభ



నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో బ్రిటీష్ కాలంలో సర్వే చేశారని అప్పటి నుంచి ఇప్పటి వరకు సర్వే జరగలేదన్నారు. ఇందుకు రీ సర్వే చేసి ఎవరి హద్దు వారికి చూపిస్తామని తెలిపారు. రీ సర్వే చేయించుకున్న వారి రెవెన్యూ రికార్డ్స్ నందు వారి పేర్లను నమోదు చేసుకొని పట్టాదారు పుస్తకాలను పొంద వచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.ఇసి.నరసన్న, టిడిపి నాయకులు కృష్ణమూర్తి, మల్లేషప్ప, మునిస్వామి, మండల సర్వేయర్ శ్రీనువాసులు, వీఆర్వోలు, మాబుసుబాన్,గోవిందు,వీరేష్ తదితరులు పాల్గొన్నారు,.

## జోహారాపురంలో గ్రామ నీటి సమస్యపై జనసేన చర్యలు

**ఆస్పరి,మార్చి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోహారాపురంలో గ్రామ నీటి సమస్యపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళినట్టు ఏపి కురబ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయకుమార్, ఆస్పరి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అరవిందకుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆలూరు నియోజకవర్గ



జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోహారాపురంలో గ్రామ ప్రజలు త్రాగుతున్న ఒక్కరేణి నీటి కుంటను జనసేన నాయకులు బాటిళ్లో తీసుకెళ్ళి అందజేశామన్నారు. ఉప ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి జోహారాపురం గ్రామానికి విచారణకు వచ్చి గ్రామంలోని నీటి సమస్యను పరిశీలించి, త్వరలోనే పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల స్థాయి అధికారులు, జనసేన పార్టీనాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ పైన బాలికలకు అవగాహన

**పత్తికొండ,మార్చి 22,ప్రభాతవార్త:** బాల్య వివాహాలు, సైబర్ నేరస్తులపై స్తానిక ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో అంగన్వాడీ కార్యయకర్తలకు సి.ఐ.జయన్న, సూపర్‌వైజర్లు సుమిత్రమ్మ, నాగేశ్వరమ్మ అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు పత్తికొండ మండలం పరిధిలో బాల వివామాలు, సైబర్ నేరస్తులపైనా చైల్డ్ చిల్డ్రన్ దాడులు ధౌర్జన్యాలుపై అనంతరం మూడు రోజుల పోషన్ బీ. పడాయిబీ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రతి అంగన్వాడీ సెంటర్లో ఇలాంటి సమస్యల పైన చర్చించాలని వారు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను చైతన్యవంత చేయాలని, ఫ్రీస్కూల్ బేసిక్ లెవల్ లోనే ఇలా నేర్చుకుంటే భవిషత్తులో తమ పిల్లలు మంచి చదవులు చదివి ఉన్నత స్థాయిలోకి తీసుకెళుతారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణతో కూడిన విద్యనందించాలి..

**–పోషణ్ భీ..పడాయ్ భీపై ముగిసిన మూడు రోజుల శిక్షణ..**

**కోసిగి, మార్చి 22, ప్రభాతవార్త**

చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా నేర్పే కేంద్రాలుగా అంగన్‌వాడీ సెంటర్లను తీర్చిదిద్దడమేపోషణ్ భీ, పడాయ్ భీ ముఖ్య ఉద్దేశ్యమని శిక్షణ రీసోర్సు పర్సన్‌లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయినీలు అన్నారు.. గత మూడు రోజులుగా పోషణ్ భీ,పడాయ్ భీ కార్యక్రమంపై జరుగుతున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో చేయాల్సి న కార్యకలాపాలపై, చిన్నారుల విద్య, ఆరోగ్యం కోసం తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.. పోషణ్ భీ, పడాయి భీఅనేది బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించే ఒక కేంద్ర ప్రభుత్వ కార్యాక్రమమని, దీనిని అంగన్‌వాడీలల్లో అమలు చేసే విధంగా చూడాలన్నారు..ప్రతి చిన్నారికి ప్రతి రోజూ కనీసం రెండు గంటల పాటు అధిక నాణ్యత గల ప్రీస్కూల్ బోధన అందించడం ద్వారా పిలల్లో నైపుణ్యత పెరుగుతుందనితెలియజేసారు..బాల్య సంరక్షణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేయడానికి సహాయ పడుతుందన్నారు..బిడ్డ పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఏమి చేయాలి, ఏ అభివృద్ధి అంశాలు దోహదం చేస్తాయన్న అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని క్షేత్రస్థాయిలో వీటిని అమలు చేసి పిల్లల సమగ్ర అభివృద్ధికి పాటు పడాలన్నారు..అనంతరం శిక్షణ తరగతులకు సంబంధించిఅందరూ గ్రూప్‌లుగా నిలిచి పిల్లల పట్ల అంకిత భావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసారు..ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి,కాత్యాయినీ అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు..

## అనుమతి లేని బయో మందులను విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

ఫోటో 22, ఎన్‌డిఎల్ 08ః బయోమందులను తనిఖీచేస్తున్న వ్యవసాయ అధికారులు

**ఆళ్లగడ్డ, మార్చి 22, ప్రభాతవార్తః** అనుమతులు లేని బయో మందులను విక్రయిస్తే లైసెన్సులు రద్దుచేస్తామని ఆత్మకూరు సబ్ డివిజన్ ఎడిఎ ఆంజనేయులు తెలిపారు. శనివారం ఆళ్లగడ్డలోని ఆర్ ఆర్ ట్రేడర్స్, శ్రీధనలక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈదుకాణాలలో దాదాపు రూ.2 లక్షల 20 వేల రూపాయలు విలువగల బయో మందులను స్టాప్ సేల్ కింద నిలిపివేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఈతనిఖీలు ఇంకా కొనసాగుతాయని అనుమతి ఉన్న బయో మందులను మాత్రమే విక్రయించాలని అలా కాకుండా అనుమతిలేని మందులను విక్రయిస్తే మొదట దుకాణాల లైసెన్సులు రద్దుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈతనిఖీలో ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి డబ్ల్యు కిశోర్ కుమార్‌రెడ్డి, సిబ్బంది, ఏఈఓ ఉశేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు

**కొలిమిగుండ్ల, మార్చి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు గోపాల్‌గారి దస్తగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ విజయసారథి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు మరియు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మందా శ్రీనివాసులు, మందా నారాయణ, మాణిక్ బాషా మాదిగ, మందా వెంకటేశ్వర్లు, చెంచుగాళ్ల చిరంజీవి, ఎం.సుబ్బయ్య, మందా గోపాల్, చిన్న పుల్లన్న, పి.భాస్కర్ తదితర ఎంఎస్‌పీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే.. రాష్ట్ర అభివృద్ధి..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఉపాధి కూలీలు లబ్ది పొందుతున్నారు. గ్రామాల్లో పనులు లేక నలిగిపోతున్నవారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకానికి కావాల్సిన అర్హత కష్టపడి పని చేయడమే. రాయలసీమను రతనాలసీమగా మార్చడమే కూటమి లక్ష్యంఅని ప్రకటించారు. రాయలసీమలో నేల స్వభావాన్ని బట్టి ఇక్కడ నీటికి కటకట ఉంటుంది. వర్షం వచ్చినా నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. కృష్ణ దేవరాయలవారి హయాం మాదిరి రాయలసీమ రతనాలసీమ కావాలి. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సీమకు పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చేలోపు రైతుల సౌలభ్యం కోసం ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల పాండ్లు మే నెలాఖరు లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొత్తం పాండ్లు పూర్తయితే ఒక టీఎంసీ నీటి నిల్వకు అవకాశం ఉంటుంది. రైతులంతా బాగుండాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటల ఏర్పాటును ముందుకు తీసుకువెళ్తుంది. ఎంపీడీవోల సమస్యలు మా దృష్టికి తెచ్చారు మీ సమస్య పరిష్కారం వెతుకుతాం. పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్.. గ్రామ సచివాలయం, ఇంజినీరింగ్ అసోసియేషన్ సమస్యలకు పరిష్కారం వెతుకుతాం. వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నుంచి అర్జీ వచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంది. ముఖ్యమంత్రి గారితోనూ, కేబినెట్లోనూ మీ సమస్యపై మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి స్థానిక శాసనసభ్యుల కోరిక మేరకు అభివృద్ధి పనులు ముందుకు తీసుకువెళ్తాం. పరిమితి మేరకు ప్రణాళికలు రూపొందించుకుని పూర్తి చేస్తాం. ఉపాధి హామీ బకాయిలు రెండు రోజుల్లో జమ అయ్యేలా చూస్తాం. అవసరం అయితే ఈ విషయంపై ముఖ్యమంత్రి తో మాట్లాడుతాం. కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను. ఆ గ్రామ అవసరాలు తీర్చేందుకు సొంత ట్రస్ట్ నుంచి రూ.50 లక్షల నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పిస్తాం. ప్రభుత్వం పథకాల ద్వారా చేయదగిన పనులు అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తాం. కొణిదెల గ్రామంతోపాటు అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తాం. ఒక్కో జిల్లాలో రెండు నుంచి మూడు రోజులు ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం" అన్నారు. తలకు పాగా చుట్టి.. పంట పొలాల్లో సేద్యపు నీటి కుంటల (ఫామ్ పాండ్) ప్రారంభోత్సవానికి కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, పుడిచర్లకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఫామ్ పాండ్ తవ్వకానికి శ్రీకారం చుట్టారు. సొంత వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం అలవాటు ఉన్న ఆయన తలకు పాగా చుట్టి రైతుగా మారిపోయారు. గడ్డపార చేతబట్టి శంకుస్థాపనకు సిద్ధం చేసిన ప్రాంతంలో గణపతిని పూజించి కుంట తవ్వకాన్ని ప్రారంభించారు. గడ్డపారతో గుంత తవ్వి స్వయంగా మట్టిని పారతో ఎత్తి గంపలో వేశారు. ఉపాధి కూలీలతో కలసి పనిలో పాలు పంచుకోవడంతోపాటు వారందరినీ వేదిక మీదకు పిలిచి లబ్ధిదారులుగా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు శాసన సభ్యులు గిత్తా జయసూర్య, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎస్టీబిసి డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఆక్రమణ



**కర్నూలు హాస్పిటల్, మార్చి 22, ప్రభాతవార్త:** ఎస్టీబిసి కళాశాల గ్రౌండ్ మీద ఈమధ్యకాలంలో చాల ఊహాగానాలు వినబడుతున్నాయి కల్వరి సతీష్ కన్నుపడిందా డిగ్రీ కళాశాల గ్రౌండ్ లీజుకు తీసుకొని అ క్రమించుకుంటున్నట్లు క్రైస్తవుల మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ప్రస్తుత కాలంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను కల్వరి సతీష్‌కు అనుకూలంగా లీజు విషయంలో సంతకం చేయనందుకు మార్చినట్లు క్రైస్తవ సంఘాలు మాట్లాడుకుంటున్నారు. సెల్ఫ్‌స్టైల్ కరస్పాండెంట్‌గా మరియు కస్టోడియన్‌గా చలామణి అవుతున్న వ్యక్తి తన స్వలాభం కోసం కళాశాల గ్రౌండ్స్‌ను వ్యక్తిగత ఆర్థికవనరుగా వ్యాపార కల్పవృక్షంగా మార్చుకున్నట్లు అపాయింట్మెంట్ చేసే అర్హత లేకపోయినా ఒక్కొక్కరి వద్ద రూ.50 వేలు వసూలు చేసినట్లు ఇక్కడ పనిచేస్తున్నటువంటి లెక్చరర్స్‌కి కూడ జీతాలు ఇవ్వకుండా సిటి పాస్టర్ అసోసియేషన్‌ను తన చేతిలో పెట్టుకొని ఒక అక్రమణ దారుడిగా గుండాగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఎస్టీబిసి డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ప్రతి దీపావళికి బాడుగకు ఇచ్చిన అమౌంట్ ఏమిచేసినారు? అంతేకాకుండా గ్రౌండ్స్ బాడుగకు ఇచ్చిన అమౌంట్లు ఏమిచేస్తున్నారో అని గతంలో ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించినప్పుడు మేనేజ్మెంట్ అనగా సెల్ఫ్‌స్టైల్ కరస్పాండెంట్ అమౌంట్ అంతా తీసుకుపోతున్నాడని ఆర్టిఐ యాక్టు కింద సమాధానం ఇచ్చారు. క్రైస్తవ సమాజం ఇప్పటికైనా మేల్కొని దేవుడు మనకిచ్చిన మరోక్క గొప్ప అవకాశం మద్రాస్ కోర్టు తీర్పు కేసు నం.124 ఆఫ్ 1994 ఎస్టీబిసి డిగ్రీ కళాశాల గ్రౌండ్ అక్రమణ నుంచి విడిపించాలి అంటే ప్రతిఒక్కరం ముఖ్యమంత్రికి, హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు లెటర్లు రాసి స్పెషల్ అఫీసర్‌ను నియమించాల్సిందిగా కోరుదాం. తద్వారా ఎస్టీబిసి కళాశాల గ్రౌండ్ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి క్రైస్తవుడి మీద ఉంది. చెడును ప్రశ్నించకపోతే చెడ్డవాడు రాజ్యమేలుతాడు దాని పర్యవసానము గ్రౌండ్ కోల్పోవడమే మేల్కోని ప్రశ్నించడం మొదలుపెట్టండని క్రైస్తవ మైనార్టీ హక్కుల పరిరక్షణ పోరాట నాయకులు తెలిపారు.

## మిడుతూరులో ప్రపంచ ఓరల్ హెల్త్ దినోత్సవం..




**మిడుతూరు మార్చి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులోని మోడల్ పాఠశాలలో శనివారం ప్రపంచ వరల్డ్ హెల్త్ దినోత్సవం సందర్భంగా సర్వజన వైద్యశాల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు పళ్ళ శుభ్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా దంతాల రుద్దుకోవడం, నోటి దుర్వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, దంతాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధికారి మూర్తుజావలి, పాఠశాల ప్రిన్సిపాల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల ప్రాణాలు నీ చేతుల్లోనే..



**మిడుతూరు మార్చి 22 ప్రభాతవార్త:** ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం, ముఖ్యంగా అత్యధిక సంఖ్యలో వ్యవసాయ కూలీలను తరలించడం అంటే సంఘటనలతో వారి ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయంటూ చాలా జాగ్రత్తగా వివరించాల్సిన అవసరం ఉందని ఎస్సై ఓబులేసు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం సాయంత్రం ఎస్సై ఆటో డ్రైవర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, ఆటోకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, వ్యవసాయ కూలీలను పరిమితికి మించి తీసుకెళ్లడం అత్యంత ప్రమాదకరమన్నారు. ఏదైనా జరగకూడదని జరిగితే అన్ని కుటుంబాల్లో వీధిన పడతాయని ఎస్సై హెచ్చరించారు. కనక ఆటో డ్రైవర్లు జాగ్రత్తగా తమ వాహనాలను నడుపుతూ ఎవ్వరికి ఇబ్బంది కలవకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బయ్య, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎండి ఫారుక్ సతిమణి అకాల మరణానికి తీవ్ర దిగ్బ్రాంతి

**: ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం**

**హోళగుంద మార్చి22, ప్రభాతార్త;** ఎన్ఎండి ఫారుక్ సతిమణి అకాల మరణానికి తీవ్ర దిగ్బ్రాంతి అని ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఆదాం అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ ఎం డి ఫరుక్ సతీమణి మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ మాతృమూర్తి షేహనాజ్ అకాల మరణ వార్త తీవ్ర దిగ్బ్రాంతికి గురి చేసింది ఆ మాతృమూర్తి మృదుస్వభావం, దయాగుణం,దైవచింతన ప్రేమభావం ఎప్పటికీ స్మృతిలో నిలిచిపోతాయిఅన్నారు వారి పవిత్ర ఆత్మకు అల్లాహ్ జన్నతుల్ ఫిర్డ్స్ లో స్థానం కల్పించాలని మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలాన్ని ఎదుర్కొనే సహనం మరియు ధైర్యాన్ని అనంతకరుణామయుడైన అల్లాహ్ అనుగ్రహించాలని మనస్ఫూర్తిగా దువా చేస్తున్నామన్నారు

## ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి



**నందికొట్కూరు, మార్చి 22, ప్రభాతవార్త:** గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాది హామీ పథకం కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యఓుడు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి పనులను సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎర్రటి ఎండలో చేతులు బొబ్బలెక్కెలా పని చేస్తున్న ఉపాధి కూలీలకు రెండు నెలలుగా బిల్లులు చెల్లించక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని వారు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు వేతనాలను రోజుకు రూ.500లకు పెంచాలని ప్రతిజాబ్ కార్డుకు 100 రోజుల నుండి 200రోజుల పనిదినాల కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం

**-జలభద్రతతోనే భవిత సురక్షితం :ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు**



**రుద్రవరం, మార్చి 22, ప్రభాతవార్త :** జలభద్రతతోనే భవిత సురక్షితమని రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆదర్శపాఠశా లలో సైన్స్ ఉపాధ్యాయుడు పిఆర్.చవాన్ ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవ వేడుకలు సంగెపునాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిచారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకొనే ప్రపంచజలదినోత్సవం ఐక్యరాజ్యసమితి మద్దతుతో మనమందరం కలిసి నీటిప్రాముఖ్యతను గురించి ప్రపంచవ్యాప్తంగా నీటికొరతను అధిగమించేందుకు ఎదుర్కొవాల్సిన అవసరాన్ని హైలైట్ చేయవడానికి అవగాహనను విద్యార్థినీ విద్యార్థులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం అవగాహన కార్యక్రమాలు, పోస్టర్ ప్రెజెంటేషన్, ఎస్సే రైటింగ్, తదితర కార్యక్రమాలు చేపట్టారు. విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేయనున్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు చవాన్ మాట్లాడుతూ విశ్వంలో అత్యంత సాధారణ సమ్మేళనాలలో నీరు ఒకటన్నారు. వ్యక్తిగత కణాల నుంచి మొత్తం పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలకు వరకు అన్ని స్థాయిలలో జీవితానికి ఇదిచాలా అవసరమన్నారు. సూక్ష్మదర్శిని స్థాయిలో జీవులు తమ శరీర ఉష్ణోగ్రతను నియత్రించడానికి ఆర్ద్రీకరణను నిర్వహించడానికి, వాటి మనుగడకు కీలకమైన శారీరక ప్రక్రియలను నిర్వహించడానికి నీటిపై ఆధారపడతాయని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థి శశిధర్ ప్రపంచ జలదినోత్సవ ప్రాధాన్యతను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాబృందం సుధాకర్, మధుద, అనురాధ, ఇషాక్, విజయలక్ష్మి, లలిత, హరి,జ్యోతి ప్రియ, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం...

**- ప్రకృతి వ్యవసాయం డివిజన్ సంచాలకులు రావన్న**



**హాలహర్వి, మార్చి22, ప్రభాతార్త;** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు ఎన్నో లాభాలు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం డివిజన్ సంచాలకులు రావన్న అన్నారు. శనివారం మండలకేంద్రమైన హాలహర్విలో మహిళా సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగం పట్ల పూర్తిగా అవగాహన చేసుకోవాలని కోరారు. పంటల సాగులో రైతులు సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా రైతులు రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడకం తగ్గించాలని సూచించారు. పంటలకు సేంద్రియ ఎరువులు వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శివశంకర్, ఏపీఎం శివయ్య, సీసీ ఆంజనేయులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు పెంచాలి..

**- ఉప ముఖ్యమంత్రికి మెమొరండం అందించిన ఉపాధి హామి జెఏసీ కమిటి..**



**కోసిగి, మార్చి 22, ప్రభాతవార్త**
జిల్లాలో ఎన్నో ఏళ్లుగా డ్వామాలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణదెల పవన్‌కళ్యాణ్‌కు ఉపాధి హామి పథకం ఉద్యోగుల జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని అందించారు...శనివారం కర్నూలు సమీపంలోని పూడిచర ్లలో ఉపాధి హామీ కింద ఫారంపాండ్‌లను ప్రారంభించేందుకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రికి జిల్లా ఉపాధి హామీ పథకం ఉద్యోగుల సంఘం(జేఏసి)నాయకులువినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి కమీషనర్ కృష్ణతేజ్‌ను ప్రత్యేకంగా కలసి తమ సమస్యలను విన్నవించుకున్నట్లు తెలిపారు..ఇందులో భాగంగా ఉపాధి ఉద్యోగుల సమస్యలపై, జీతాల పెంపుదలపై, పదోన్నతులు, గ్రేడ్‌లు సవరణలపై కమీషనర్‌తో చర్చించడంజరిగినట్లు ఉపాధి ఉద్యోగుల జేఏసీ నాయకులు తెలిపారు..అయితే మీకు జీతాలు ఇవ్వడమే కష్టంగా ఉందని కమీషనర్ అంటున్నాడని వారు ఆరోపించారు..ఉపాధి హామిలో ఉద్యోగులు, టెక్నికల్ అసిస్టెంట్‌ల పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ప్రభుత్వానికి, మెటిరియల్ కాంపోనెంట్ అందించడంలోఈ ఉద్యోగులు కీలకంగా వ్యవహరించడం జరుగుతుందని జేపిసి కమిటీ తెలువుతుండగా అధికారులు మాత్రం ఇందుకు నిర్లక్ష్యంగా చెప్పుతూతప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నా న్రరు.. అంతేకాక ఉపాధి హామీ పథకంలో భాగమైన ఫారంపాండ్‌లను ప్రారంభించడానికి వచ్చిన సాక్షత్తు ఉపముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో కనీసం ఉపాధి హామీ ఉద్యోగులు, సిబ్బంది గురించి మాట్లాడకపోవడం విచారకరమన్నారు..అనంతరం డిమాండ్‌లతోకూడిన వినతి పత్రాన్ని ఉప ముఖ్యమంత్రికి, గ్రామీణాభివృద్ధి కమీషనర్‌కు అందించారు.. ఈ కార్యక్రమంలో ఉపాది హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లఅసోషియేషన్ అధ్యక్షులు తిరుమలేష్, ఆనంద్, మల్లికార్జున, ఏపిడి లక్ష్మన్న, మదుశేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## జాబ్ మేళాకు విశేష స్పందన




**ఆలూరు, మార్చి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు శిక్షణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు యువతి యువకుల నుండి విశేష స్పందన లభించింధి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వై.యస్.కే. ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్,గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ యంగ్ ఇండియా ప్రతినిధులు ఉద్యోఆల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 68 మంది పాల్గొనగా 44 మంది ఉద్యోగ అర్హత సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ వి.రమాదేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్.ఆనంద్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హాబ్ కో-ఆర్డినేటర్ వీరేష్, స్కిల్‌హాబ్ ట్రైనర్ మన్సూర్‌ఆలీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రత బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే

**- డిఎల్‌పిఓ నూర్జహాన్**



**మంత్రాలయం, మార్చి 22, ప్రభాతవార్త:** గ్రామాల్లో పరిశుభ్రత బాధ్యత ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులదే అని డిఎల్‌పిఓ నూర్జహాన్ అన్నారు. నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్‌డిలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ చెత్తనుండిసంపద తయారీకేంద్రం నిర్వహణ, తడిచెత్త పొడిచెత్త సేకరణ, ఇంటింటి చెత్తను సేకరించడం తదితర విషయాలపై వివరించారు. పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించి గ్రామాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచవచ్చన్నారు. కావున పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్‌డిలు తమ విధులపట్ల నిర్లక్ష్యంవహించకుండా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య మంత్రాలయం, కోసిగి, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు ఈఓఆర్‌డిలు ప్రభావతి, హరూన్‌రషీద్, విజయలక్ష్మి, జయరాం, మంత్రాలయం ఈఓ నాగరాజు అన్నిగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలి

**-కృష్ణ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల రామాంజనేయులు**




**కర్నూలు విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రజా సేవ చేసేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని కృష్ణ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని వినాయకఘాట్‌లో ఉగాది పండుగ పరుస్కరించుకొని శ్రీశైలం వెళ్తున్న కర్నాటక పాదయాత్ర భక్తులకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మరియు కృష్ణ ధర్మం పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, మంచినీరు, ఉచిత మజ్జిగను పంపిణి చేశారు. ఈసందర్భంగా కృష్ణ ధర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా శ్రీశైలం వెళ్ల పాదయాత్రులకు కృష్ణ ధర్మ పరిషత్ వ్యవస్థాపకులు తాటి అభిషేక్ గౌడ్ ప్రత్యేక చొరవ చూపి సేవా కార్యక్రమం జరిపినట్లు తెలిపారు. పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమం నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో మల్లిఖార్జున, పురుశోత్తమ్, పవన్, అనిల్, శంకర్, వెంకటేష్, సూర్య, అభినవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రిన్సిపాల్ డా.రామకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం




**కర్నూలు హాస్పిటల్, మార్చి 22, ప్రభాతవార్త:** మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నరసమ్మ కొనియాడారు. ఇటీవల మరణించిన మాజీ ప్రిన్సిపాల్ కార్డియాలజి విభాగపు అధిపతి కీ.శే.డా.టి రామకృష్ణారెడ్డి సంతాప సభ ఓల్డ్ సిఎల్‌జి నందు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్డియాలజిలో మొదటిసారిగా ఐసియూ విభాగాన్ని ఏర్పరచారని అధునాతన చికిత్సలు నిర్వహించారని కొనియాడారు. రిటైర్డు ప్రిన్సిపాల్, డా.ప్రొఫెసర్ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్డియాలజి విభాగానికి పెద్దలు మాజీ ప్రిన్సిపాల్ సేవలు మరువలేనివన్నారు. వారి ద్వారా ఎంతో మంది వైద్యులు మెలకువలు నేర్చుకున్నారన్నారని అందులో తాను ఒకడినని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయకృష్ణారెడ్డి తన తండ్రి పేరుమీద కార్డియాలజి విభాగంలో బెస్ట్ అవుట్ గోయింగ్ పిజికి గోల్డ్‌మెడల్ అందిస్తామని ఆ విభాగానికి 30 కాట్స్ అందజేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల మరిణించిన వైద్య విద్యార్థిని రమ్యతేజకు సంతాపం ప్రకటించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సాయి సుధీర్, వివిధ విభాగాధిపతులు డా.శ్రీనివాసులు, డా.లక్ష్మిబాయి, డా.రాధరాణి, డా.రాంశివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతం పరీక్షలో 8 విద్యార్థులు గైర్హాజరు

**కర్నూలు విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన సంస్కృతం సబ్జెక్టులో ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను పకడ్బందిగా ఎటువంటి అసౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి యస్ శ్యామ్యూల్‌పాల్ తెలిపారు.

## పదోన్నతిపై సబ్ ట్రెజరీ ఆఫీసర్ బదిలి



**నందికొట్కూరు, మార్చి 22, ప్రభాతవార్త:** నందికొట్కూరు సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనువాసులు పదోన్నతిపై హిందూపురం ఏటిఓ గా బదిలిపై వెళ్ళారు. శనివారం స్తానిక ట్రెజరీ కార్యాలయంలో ఎన్.జి.ఓ.సంఘం నాయకులు అధ్యక్ష కార్యదర్శిలు ఏ.రాముడు,సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా సహాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ట్రెజరీలో ఉద్యోగులకు మంచి సేవలు ఇక్కడి నుండి బదిలిపై వెళుతుండడం భాధగా ఉన్న పదోన్నతి రావడం పట్ల వారు హార్షం వ్యక్తం చేశారు. అలగే రిటైర్డ్ ఉద్యోగులు ఎస్టిఓను ఘనంగా సత్కారించారు. దినేష్, శిరాజ్, ప్రత్యూష, రిటైర్డ్ ఉద్యోగుల నారాయణ, సుబ్బారావవు, ఈశ్వరయ్య, శోభారాణి, ప్రసాద్, ట్రెజరీ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఫరూక్‌ను పరామర్శించిన మాజీ విప్ గంగుల



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ సతీమణి షహనాజ్ హైదరాబాద్‌లో అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలిమాజీ విప్ గంగులప్రభాకరరెడ్డి శనివారం హైదరాబాద్‌లోని మంత్రి ఇంటికి వెళ్లి ఫరూక్‌ను, కుటుంబీకులను పరామర్శించారు.

## ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో అవినీతిపై జిల్లా ఎస్‌పి సమగ్రవిచారణ జరిపించాలి



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త**
నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో చలానా మామూళ్ల పేరుతో చోటుచేసు కుంటున్న అవినీతిపై జిల్లా ఎస్‌పి సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిలా ్ల కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఎఐటియుసి పట్ట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళాసమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మలు డిమాండు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో అధికారులు నిబంధనలు, చలానా పేరుతో మామూళ్ల వసూలు చేస్తున్నారన్నారు. పైకి మాత్రం నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని చెప్పడం బాధాకరమైన విషయమన్నారు. గతంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ మీద కథనాలు ఎప్పుడు రాలేదని, ఒక కానిస్టేబుల్ వ్యాపారాలు చేస్తున్న వారిని బెదిరించి మామమూళ్లు వసూలు చేస్తున్నాడని గమనించి సిపిఐ నాయకులు జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచగా ఆయనను ఇతర ప్రాంతానికి బదిలీచేశారన్నారు. ట్రాఫిక్ సిఐ మల్లికార్జునగుప్తా ట్రాఫిక్ నిబంధనల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం, నేను మోనార్ క్‌ను, నేను ఎవరి మాట వినను అంటూనే మరో ప్రక్క తన స్టేషన్ పరిధిలో ఉన్న ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో జరుగుతున్న అవినీతిపై ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నారు. ఆటో స్టిక్కర్లపై దోపిడీ చలానా రూపంలో అవినీతి నిదర్శనమన్నారు. అందులో ఇతనికి భాగస్వామ్యం ఉంటుందని భావిస్తున్నామన్నారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో అవినీతి, చలానా రూపంలో దోపిడీలపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంల ఓ పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## మైపర్‌లో స్ట్రెస్ మేనేజ్మెంట్ సెమినార్




**కర్నూలు విద్య, మార్చి 22, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ కళాశాల యందు శనివారం స్ట్రెస్ మేన్మెంట్‌పైన సెమినార్ కండక్టు చేయడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా బి స్వరూప రాణి సైకాలజిస్ట్ పాల్గొని విద్యార్థులకు స్ట్రెస్‌ని ఎలా మేనేజ్ చేయాలి ఎగ్జామ్స్ టైంలో ఏవిధంగా స్టేషన్ తగ్గించుకోవాలని అనే దానిమీద అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆలూరులో ప్రజా సమస్యలు పరిష్కారించాలి



**ఆలూరు, మార్చి 22, ప్రభాతవార్త:** ఆలూరులో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పట్టణంలోని వద్దేకాలనీ, గోవర్ధన్ టాకీస్ ఏరియా, శ్రీరామటెంపుల్ ఏరియాలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతు పార్టీలు పాలకులు మారుతున్నారే కాని అలూరులో సమస్యలు మాత్రం తీరడంలేదని, సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, పాలకులు సంపదనే ధ్యేయంగా పని చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని వారు తెలిపారు. కాలనీలో 10 రోజులకు ఒకసారి వస్తున్నాయని, చెడిపోయిన బోరింగులు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని. పారిశుధ్యం పడకేసిందని, దీంతో దోమలు పెరిగి పోయాయని స్తానికులు ఆంధోళన వ్యక్తం చేస్తున్న పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి కైన పాలకులు స్పందించక పోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ, పి.హోనుమంతు, కె.పి.నారాయణస్వామి, మైన కృష్ణ, విటల్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యకర్త వసుంధర ఆధ్వర్యంలో కన్నడికులకు ఉచిత వైద్యం

**: శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులకు వైద్యసేవలు**



**ఆత్మకూరు, మార్చి22, ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో ఈనెల 21వతేది నుంచి 30వ తేది వరకు శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లే కన్నడికులకు మౌళిక ఆరోగ్య సేవలను కల్పించే విదంగా ముందుంటామని ఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట గ్రామాలకు చెందిన ఆరోగ్య కార్యకర్త వసుంధర ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రాధాపురం సమీపంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో ఉగాది పర్వదినం పండుగను పురష్కరించుకునేందుకు భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేసవికాలంలో భక్తులకు అనారోగ్య జాగ్రత్తలపై వైద్యశాఖ అధికారులు ఉచిత వైద్యశిభిరాలను ఏర్పాటు చేసి వివిద రకాలకు సంబందించిన ఉచిత మందులు పంపిణి చేస్తూ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్, మోకాళ్ళనొప్పులు, జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉన్న పాదయాత్రీకులను గుర్తించి మందులు అందించే విదంగా సిబ్బంది సిద్దంగా ఉన్నామని వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో వేసవి కాలంలో బ్రహ్మారాంభిక మల్లికార్జునస్వామి ఆశీస్సుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి తరలి వస్తున్న కన్నడ భక్తాదులకు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో ఉచిత వైద్య శిభిరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. భక్తాదులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించి వారి ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించే విదంగా వైద్యశాఖ విధులు నిర్వహిస్తున్నామని ఆరోగ్య కార్యకర్త వసుంధర తెలిపారు. ఆశా కార్యకర్తలు గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారులను అభినందించిన.. ఉప ముఖ్యమంత్రి

**కర్నూలు, మార్చి 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా పూడిచెర్ల లో నిర్వహించిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐఏఎస్ అధికారులు శశి భూషణ్ కుమార్, కృష్ణ తేజ, రంజిత్ బాషా లను అభినందించారు. తమ ఆశయాలకనుగుణంగా పల్లె పండుగ, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రస్తుతం ఫారం పాండ్ల నిర్మాణం వంటి ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ గురించి మాట్లాడుతూ భారతదేశం ఎంత గొప్పది, ఎంత మమేకమైనది అనటానికి సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ నిదర్శనం అని, బీహార్ లో పుట్టి, బీహార్ లో చదువుకొని ఆంధ్రప్రదేశ్ కి సేవలు చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి వారిని ప్రశంసిస్తూ ధన్యవాదాలు తెలిపారు.. ఆంధ్ర ప్రదేశ్ లో పుట్టి పెరిగి కేరళ రాష్ట్రంలో ఐఏఎస్ అధికారిగా పని చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో పంచాయతీ రాజ్ కమిషనర్ గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి కృష్ణతేజ తన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. అదే విధంగా కర్నూలు జిల్లాలో సిసి రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని డిప్యూటీ సీఎం కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను అభినందించారు.. పని చేసే అధికార యంత్రాంగం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం అని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు..



# వేసవిలో వర్షం కురువడంతో ఊపిరి పీల్చుకున్న జనం

: పిడుగు పాటు కొబ్బరి చెట్లుపై మంటలు







**నంద్యాల, మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాలలో పలు చోట్ల వడగండ్లతో కూడిన బారీ వర్షాము కురువడము జరిగింది. దీనితో రైతులు అరబెట్టిన పోగాకుబెళ్లు పండు మిర్చి తడిచి ముద్ద అయ్యాయి. సాయంత్రము కురువడముతో ట్యూషన్‌కు వెల్లిన చిన్నారులు పరుగులు తీశారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్షం పడింది. ముఖ్యంగా కోవెలకుంట్ల, అళ్లగడ్డ, గోస్పాడు, బనగానపల్లె, కొలిమిగుండ్ల సంజామల, దొరి ్నపాడు ఉయ్యాలవాడ మండలాల్లో బారీ వర్షము వడగండ్లతో కూడిన వర్షము కురిసింది. అయితే మిర్చి .పొగాకు రైతులు ఈ వర్షకానికి ఇబ్బందులు పడ్డారు. అనుకోకుండా కురిసిన వర్షానికి నానా కష్టాలు పడ్డారు. పోలాల్లో అరుబెట్టిన ఎర్రబంగారమును కాపాడుకునేందుకు చాలి ఇబ్బందులు పడ్డారు. అలాగే పొటగాకు బేళ్లను బయట ఉండటము చాలా వరకు తడిచి ముద్ద అయ్యాయి.అలాగే బనగానపల్లెమంగళవారము పేటలో పిడుగు పడి రెండు కొబ్బరి చెట్లు మంటలో కాలి పోయాయి.

## ఎస్ఐకు జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేత

– హర్షం వ్యక్తం చేసిన పోలీసులు, ప్రజలు



**గడివేముల, మార్చి22, ప్రభాతవార్త;** నంద్యాలలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా చేతులమీదుగా గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డికి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే కేసులు వాటిని పరిష్కరించేందుకు అధికారులు చేయాల్సిన పనుల గురించి చర్చించారు. అలాగే జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో (పీజీఆర్ఎస్) ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలు ఆధారంగా చేసుకుని ఉత్తమ అధికారులను గుర్తించడం జరిగింది. ఇందులోభాగంగా గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి సేవలను గుర్తించిన జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఎస్ఐకు జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల గడివేముల పోలీస్‌స్టేషన్ పోలీసులు, సిబ్బంది, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి పార్టీ జిల్లా స్థాయి సమావేశం

– బిజెపి తీర్థాం పుంచుకున్న స్వచ్ఛంద సేవకుడు తిరుమల



**ఎమ్మిగనూరు, మార్చి, 22, ప్రభాతవార్త** ఎమ్మిగనూరు పట్టణంలోని విశాలగార్డెన్ పంక్షన్‌లో శనివారం జిల్లా స్థాయి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మధుకర్, హైకోర్టు న్యాయవాధి పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు విట్ట రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ,రజక కర్పోరేషన్ చైర్మన్ న్యాయవాధి సవిత్రి పాల్గొన్నారు.ముందుగా స్వచ్ఛంద సేవకుడు తెలుగు తిరుమల ఆధ్వర్యంలో 100 మంది బిజెపి పార్టీ తీర్థంపుచుకున్నారు.రాష్ట్ర,జిల్లా నాయకులు సదరంగా ఆవహింనిచ్చి పార్టీ కండావలను వేసి పార్టీ ససిద్దంతలను తెలుపుతు రాబోయే రోజులలో బిజెపి పార్టీకి సైనికులగా పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవకుడు తిరుమల మాట్లాడుతూ ప్రధాన మంతి నరేంద్రమోడి,యోగి అదిత్యానాథ్, వారి అడుగు జాడలలో దేశ భవిష్యత్ బాగ ఉందని వారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన తెలిపే విధంగా పనిచేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాధి వడ్డె ఉరుకుందు,చక్రర పరమేష్, బాలు,సుకన్న,వీరేష్,గోల్ల నాగరాజు,మద్దిలేటి, గోవింద్, వీరేష్, ప్రశాంత్,అంజి,నాగరాజు,జెట్టప్ప,శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల పై అవగాహన కార్యక్రమం

– సీఐ రమేష్‌బాబు



**కొలిమిగుండ్ల, మార్చి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం వాహన చోదకులు మరియు డ్రైవర్లు, ఆటో వారికి నూతన చట్టాల పై కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, అధిక లోడ్‌తో వాహనాలు నడపరాదని, ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించరాదని తదితర అనేక అంశాలపై డ్రైవర్లు మరియు హమాలీలు మరియు వాహనచోదకులకు అవగాహన కల్పించారు.

## విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి

**హాలహర్వి, మార్చి22, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామంలో శనివారం విద్యుత్ షాక్‌కు గురై గోవర్ధన్(24) అనే యువకుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోవర్ధన్ శనివారం ఉదయం గ్రామంలో ఓ శుభకార్యానికి షమియానా టెంట్లు వేయడానికి వెళ్లాడు. షామియానా, టెంట్లు వేసే సమయంలో పై నున్న విద్యుత్ వైర్లు తగిలి కిందకు పడిపోయాడు. స్పృహ కోల్పోవడంతో గోవర్ధన్‌ను చికిత్స కోసం బళ్లారి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హాలహర్వి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**– గడ్డివాములు దగ్ధం...:** మండలంలోని బాపురం గ్రామంలో శనివారం సాయంత్రం భారీగా ఈదురుగాలులు రావడంతో విద్యుత్ తీగల నుంచి మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న గడ్డివాములపై మంటలు వ్యాపించాయి. దీంతో చంద్ర అనే రైతుకు చెందిన రెండు గడ్డి వాములు కాలిపోయాయి. వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించగారు. వారు వచ్చేలోపు గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి.

# పేదరికాన్ని నిర్మూలించడమే పి4 విధాన లక్ష్యం

– పెట్టుబడిదారులు ముందుకు రావాలి

– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి** పేదరికాన్ని నిరూ ్మలించడమే పి-4 ( ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) వ్యవస్థ లక్ష్యమని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నానరు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో స్వర్ణాంధ్ర 2047విజన్ ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధానంపై చర్చ, అభిప్రాయసేకరణపై సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, ఇతర మహిళా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి4 విధాన కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని చక్కటి కార్యచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తే రాష్ట్రముఖ్యమంత్రి ఉగాది పండుగ రోజు లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. ఇందుకోసం రాబోయే ఐదుసంవత్సరాలల్లో జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లగలమో అన్న అంశాలపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. గతంలో మండల, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలలో పి4 విధానాన్ని ప్రవేశపెట్టి జిల్లాను అభివృద్ధి చేయాలనేది రాష్ట్రముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి ఉన్నత వర్గాల వారు ఉంటారన్నారు. అట్టడుగున ఉన్న పదిశాతం నిరుపేదలను ఉన్నతస్థాయిలో ఉన్న 20శాతం సంపన్నులు వ్యక్తిగతంగా కాని, కుటుంబపరంగా, సామాజికపరంగా ఏవిధంగా సహాయసహకారాలు అందించగలరో సంబంధిత వ్యక్తులు, సంస్థలు ముందుకు వస్తే పి 4 విధానంలో భాగస్వామ్యులను చేస్తామని కలెక్టరు తెలిపారు. జిల్లాలో 3.97లక్షల కుటుంబాలలో 20లక్షల మంది జనాభా నివసిస్తున్నారరన్నారను. ఇందులో 15లక్షలు గ్రామీణ ప్రాంతాల్లో, 5లక్షల జనాభా పట్టణ ప్రాంతాల్లో ఉన్నారన్నారు. సచివాలయసెక్రటరీ, వార్డు అమెనిటీ సెక్రటరీలతో కుటుంబసభ్యులు అంగీకారం తీసుకుని అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించి 4.5లక్షల కుటుంబాలు పేదరికంలో ఉన్నట్లు గుర్తించామన్నారను. ఈ సర్వేలో గతంలో తీసుకున్న ఏప్రభుత్వ పథకం రద్దుకాదని, కొత్త స్కీములో అర్హత ఉంటే ఖచ్చితంగా చేరుస్తామని ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి సర్వే చేపట్టామన్నారు. సిద్దేశ్వరంలో 10 ఎకరాలు, హెల్త్ రి సార్ట్స్ నిర్మాణాలకు, పాణ్యం జాతీయరహదారిలో 5 ఎకరాలకు పర్యాటకులను ఆకర్షించే రీతిలో సౌకర్యాలను కల్పించడం, నంద్యాల పట్టణంలోని స్టార్, బడ్జెట్ హోటళ్ల నిర్మాణానికిపెట్టుబడిదారులు ముందుకు రావాలని కలెక్టరు సూచించారు. పచ్చర్ల, బైర్లూట ప్రాంతాలను ఏకో టూరిజంగా అభివృద్ధి చేయడంతో పాటు రిసార్ట్స్‌ను ఏర్పాటుచేసి ఇందులో 700మంది చెంచు గిరిజనులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. స్థానికంగా ఉపాధిపెరిగి కుటుంబానికి ఉపయోగపడేలా ఉద్యోగావకాశాలు కల్పించే దిశలో ఉండాలన్నారు. అనంతరం పేదరిక నిర్మూలన, ఉద్యోగాలసృష్టి, నైపుణ్యత పెంపు, రైతుసాధికారికత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాసు ఇన్‌ఫ్రాస్టక్చర్, స్వచ్ఛ ఏపి, మానవ వనరుల వినియోగం, శక్తివనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో అభివృద్ధిపై అభి ప్రాయాలు సేకరించారు. పట్టణ ప్రముఖులు రావినూతుల వరప్రసాద్, ప్రభాకర్, రవికుమార్, మురళీధర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, తదితర వ్యక్తులు పి4ఇ విధానంపై అభిప్రాయలు వెల్లబుచ్చారు. జిల్లా అధికారులు రాబోవు ఐదుసంవత్సరాల్లో వృద్ధిరేటను పెంచే అంశాలపై వివరించారు.

## క్రీడా స్ఫూర్తితో ఆడడమే నిజమైన విజయం- సి.ఐ.



**తుగ్గలి, మార్చి 22,ప్రభతవార్త:** క్రీడాకారులు క్రీడ స్ఫూర్తితో ఆడడమే నిజమైన విజయం అని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ అన్నారు. శనివారం రామలింగయ్యపల్లి గ్రామంలో షాహీద్ భగవత్ సింగ్ 94వ వర్ధంతి సంధర్భంగా ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్,నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నీస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్‌ను సిఐ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పోటీలో గెలుపు ఓటమిలు సహజం అనే విషయాన్ని ప్రతి క్రీడాకారుడు గుర్తించాలని, ఓటమినే పునాది చేసుకోవాలన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోరాదని సి.ఐ.సూచించారు.తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని తెలిపారు. ద్విచక్రవామానాలపై వెళ్ళే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రు పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారి నుండి ఆస్తిని పొందే అవకాశం కోల్పోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అనంతరం సి.ఐ. క్రికెట్ ఆడి క్రీడాకారులను ప్రోత్సాహించారు. విజేతలకు మొదటి బహుమతి దాతలు రూ.10,116లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబీరసూల్, రెండవ బహుమతి జిల్లా ఉపాధ్యాక్షుడు హానుమేష్ విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,దుర్గ సభ్యులు కారుమంచి జిల్లా సమితి సభ్యులుసుల్తాన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, వెంకటేష్, హానుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవిమోహన్‌కు సన్మానం



**డోన్,మార్చి22,ప్రభాతవార్త** డోన్ బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జె.రవిమోహన్‌ను సిపిఐ నాయకులు శనివారం సన్మానించారు.డోన్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సహాయకార్యదర్శిగా రవిమోహన్ నామినేషన్ వేశారు.అయితే ఆ పదవికి ఇతరులు నామినేషన్ వేయలేదు.దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు సిపిఐ న్యాయవాదులు,నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు,కౌన్సిలర్ న్యాయవాది పి.సుంకయ్య,సిపిఐ మండల ,పట్టణ కార్యదర్శులు బి.నారాయణ,ఎం.రాముడు,మాజీ మండల కార్యదర్శి పులిశేఖర్,న్యాయవాదులు డివి.రంగారెడ్డి, శేషశయనరావు, ఆర్.రాముడు,మద్దయ్య యాదవ్,యం.శ్రీనివాసులు, కావీశ్వరుడు, జి.మద్దిలేటి, కురువసంఘం నాయకులు మునిస్వామి, బాలమద్దయ్య, ప్రతాప్‌యాదవ్ తదితరులు పూలమాల,శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ రవిమోహన్ కుటుంబం సిపిఐ పార్టీలో కొనసాగుతుందన్నారు.విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్‌లో జిల్లాస్థాయిలో పనిచేశారన్నారు.ప్రస్తుతం సిపిఐ క్రిష్ణగిరి మండల సహాయకార్యదర్శిగా బి.బొంతిరాళ్ల సర్పంచ్‌గా ఉన్నారన్నారు.ఒకవైపు న్యాయవాది వృత్తిలో మరోవైపు రాజకీయాల్లో చురుగ్గా ఉన్నాడని కొనియాడారు. రాబోవు కాలంలో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## నాటుసారా నిర్మూలనకు సహకరించాలి

: ఎమ్మిగనూరు ఎక్సైజ్‌సిఐ రమేష్‌రెడ్డి



**మంత్రాలయం,మార్చి 22,ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో నాటుసారా నిర్మూలనకు ప్రతాఒక్కరూ సహకరించాలని ఎమ్మిగనూరు ఎక్సైజ్ సిఐరమేష్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండ,మాధవరం తాండ గ్రామాల్లో గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా సేవించడం వలన అనేక రకాల వ్యసనాలకు బానిసలు అవుతారన్నారు.ఆర్థికంగా చాలానష్ట పోతారాన్నారు. సమాజంలో తగిన గుర్తింపును కోల్పోతారన్నారు. నాటుసారాను ఎలా నిర్మూలించాలనే విషయాలపై ప్రజలకు తెలియజేశారు.అనంతరం నాటుసారా జోలికి వెళ్ళమని ప్రజలతో ప్రమాణాలు చేయించారు.ఈ కార్యక్రమంలో కోసిగిసిఐ భార్గవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నడ భక్తులు.. ట్రాఫిక్ నియంత్రణ పాటించండి

: ఆత్మకూరు ఎస్ఐ డి.వి నారాయణరెడ్డి

: శనివారం ట్రాఫిక్ నిబందనలపై అవగాహన



**ఆత్మకూరు,మార్చి22,ప్రభాతవార్త:** శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లే భక్తాదులు వాహనదారులు తప్పని సరిగ్గా రోడ్డు నిబందనలు పాటించాలని ఆత్మకూరు ఎస్ఐ డి.వి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఫిన్నాపురం గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో ఫిన్నాపురం గ్రామంలో అధిక ట్రాఫిక్ ఉండడంతో వాహనదారులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో వెలసిన బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం వాహనదాల ద్వారా వెళ్లే కన్నడ భక్తాదులు రోడ్డు భద్రతను పాటించి ప్రమాదాలను నివారించే విదంగా పోలీసులకు సహకరించాలని వివరించారు. నల్లమల ఘాట్ రోడ్డులో అధిక వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులు నెమ్మదిగా వాహనాలను నడుపుకుంటూ వెళ్లి తమ మొక్కలు తీర్చుకొని తిరుగు ప్రయాణంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వివరించారు. ఈ నెల 21వతేది నుంచి 30వతేది వరకు శ్రీశైలంలో జరిగే ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెల్లడం జరుగుతుందని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించాలని, సెలపోన్, మద్యం సేవించి వాహనాలు నడుపుతే చర్యలు తీసుకోకతప్పదన్నారు. వాహనదారులు పాదయాత్రీకులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రమాదాలను నివారించే విదంగా వెళ్లాలని తెలియజేశారు. వీరి వెంటా పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి ఎన్ ఎం డి ఫరూన్ పరమార్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర న్యాయ, మైనారటిల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్‌ను శనివారం సాయంత్రం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హైదరాబాద్ లో పరమార్శించారు. ఇటీవల అనారోగ్యం మంత్రి ఫరూక్ సతీమణి షహనాజ్ మృతి చెందడం పట్ల ఎంపీ శబరి విచారం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనల సమయంలో మనో ధైర్యంగా ఉండాలని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని, షహనాజ్ మృతికి సంతాపం తెలిపి, మంత్రి ఫరూక్ కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు.

## మంత్రి ఫరూక్‌ను పరామర్శించిన భూమాఅఖిలప్రియ దంపతులు



**నంద్యాల, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ సతీమణి షహనాజ్ శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతిచెందారు. ఇందులో భాగంగా శనివారం ఆళ్లగడ్డ ఎంఎల్‌ఏ భూమాఅఖిలప్రియ, ఆమె భర్త భార్గవరామ్‌లు హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకుని ఎన్ఎండి.ఫరూక్‌ను పరామర్శించారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

– ఎమ్మెల్యే విరూపాక్షి



**ఆలూరు రూరల్, మార్చి22, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలోని కోటవీధిలో వెలసిన శ్రీ దేవమ్మ అవ్వ ఆలయంలో శనివారం ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్షి ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహం ప్రతిష్ఠించి 41 రోజులు అయిన సందర్భంగా శ్రీ బిలేహాల్ మల్లికారు ్జన స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే విరూపాక్షికి ఆలయ కమిటీ సభ్యులు మరియు వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే కోటవీధిలో ఆయన పర్యటించి అక్కడ డ్రైనేజీ మరియు సీసీ రోడ్లతోపాటు మంచినీరు సమయానికి వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే కొట్టాలగేరిలో కాలనీవాసులు డ్రైనేజీ మరియు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే ఎన్ఆర్ఈజీఎస్ కింద వచ్చిన ఫండ్స్‌తో ఈ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, మాజీ ఎంపిటిసి భాస్కర్, కురువెల్లి రాముడు, రొక్కప్ప, గిరి, హుళేబీడు రామలింగ, యువనాయకులు రాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

## నగరంలో పన్ను వసూళ్ళకు ప్రత్యేక కౌంటర్లు

– ముఖ్యమైన మూడు ప్రాంతాల్లో ఏర్పాటు

– ఆదివారం సైతం కౌంటర్లు తెరిచే ఉంటాయి

– నగరపాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు

**కర్నూలు మున్సిపల్, మార్చి 22, ప్రభాతవార్తః** నగరపాలకకు సంబంధించిన ఆస్తిపన్ను, తాగునీటి పన్నులు ప్రజలు సులువుగా చెల్లించేందుకు నగరంలోని ముఖ్యమైన మూడు ప్రాంతాల్లో ప్రైత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసినట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదితో ప్రస్తుత ఆర్థిక సంవత ్సరం ముగుస్తుందని ఇప్పటికే క్షేత్రస్థాయిలో సిబ్బంది విస్తృతంగా తిరుగుతూ పన్ను వసూళ్ళను వేగవంతం చేసినట్లు వెల్లడించారు. నగర పాలకకార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పన్ను వసూలు కేంద్రాలు ఆదివారం సైతం తెరిచి ఉంటాయని ప్రత్యేక కౌంటర్లు ఉదయం 7 గంటల నుండి రాత్రి 7 గంటలలోపు ప్రజలు తమ పన్నులు చెల్లించవచ్చన్నారు. ప్రజలు ఇంటి నుండి డిజిటల్ ప్లాట్‌ఫాంలలో పన్నులను చెల్లించవచ్చని వాట్సాప్ నం.9552300009 పురసేవా యాప్, వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్ః//సిడిఎంఎ.ఏపీ.జిఓవి.ఇన్/పిటిపేమెంట్స్ లలో ఏదైనా ఒక పద్ధతిలో పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ సూచించారు. ఒకవేళ నగదురూపంలో చెల్లించాలనుకుంటే స్థానిక సచివాలయం, మీసేవా, అన్‌లైన్ కేంద్రాలు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లులో లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ప్రతే ్యక కౌంటర్లు కల్లూరు వార్డు కార్యాలయం -85వ సచివాలయం, జె యన్ ఆర్ నగర్ (సి క్యాంపు)-62వ సచివాలయం, బాలాజీ నగర్ 104వ సచివాలయం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.